నిందితులను పట్టుకోవడంలో జాగిలాలే కీలకం

పోలీసు జాగిలాలతో కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్

- కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 5: నిందితులను పట్టుకోవడంలో పోలీసు జాగిలాల పాత్ర కీలకమని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ జాగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను బుధవారం ఆయన ఎస్పీ అశోకకుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ జాగిలాల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసుల విచారణ, భద్రతాపరమైన కార్యకలాపాల్లో పోలీసు జాగిలాలు తమ సామర్థ్యాలను రుజువు చేసుకున్నాయన్నారు. అధిక సామర్థ్యం, విశ్వసనీయత, పత్రేక శిక్షణతో పోలీసులకు ఎంతగానో సహాయపడుతున్నాయన్నారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జాగిలాలు పోలీసు శాఖకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరిగిన సమయాల్లో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా చూస్తాయన్నారు. మాదకద్రవ్యాలు, ఇతర అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులను సులభంగా గుర్తిస్తాయన్నారు. జాగిలాలకు అధునాతన శిక్షణ, వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో పోలీసు శాఖ వద్ద ఆరు జాగిలాలు ఉన్నాయని, వీటి పోషణ కోసం ప్రత్యేక సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. పోలీసు జాగిలాలకు గదులు ఏర్పాటు చేసిన కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగిలాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములు, జగిత్యాల టౌన్, డీసీఆర్‌బీ, ఎస్‌బీ, ఫింగర్ ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, ఆరీఫ్ అలీ ఖాన్, శ్రీధర్, ఏఆర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, వేణు, డాగ్స్ హ్యాండ్లర్స్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రఘుచందర్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 5: ఏడేళ్లలో 27 చోరీలకు పాల్పడి, ప్రతి కేసులో జైలుకు వెళ్లడం, బయటకు వచ్చి మళ్లీ దొంగతనాలు చేయడమే పనిగా పెట్టుకున్న ఓ దొంగను జగిత్యాల టౌన్ పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. జగిత్యాలలోని డీఎస్పీ కార్యాలయంలో దొంగ అరెస్ట్ చూపిన డీఎస్పీ రఘుచందర్ చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టకు చెందిన ఊబిది శేఖర్ జగిత్యాలలోని వాణీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. మైనర్‌గా ఉన్నప్పటి నుంచే దొంగతనాలకు అలవాటైన శేఖర్ రాత్రి సమయాల్లో ఆలయాల్లో చొరబడి వెండి వస్తువులు, పాత్రలు, ఇతర సామగ్రి ఎత్తుకెళ్లి వాటిని విక్రయించి జల్సాలు చేస్తుంటాడు. గత నాలుగు రోజుల్లో జిల్లా కేంద్రంలోని ఉప్పరిపేట్ గుడిలో, జగిత్యాల పట్టణంలోని దాసాంజనేయ స్వామి ఆలయం, నల్లపోచమ్మ గుడితో పాటు నేరెల్ల, కోరుట్ల పట్టణంలోని ఆలయాల్లో చొరబడి వెండి, రాగి పాత్రలు, నగదు ఎత్తుకెళ్లాడు. కేసు నమోదు చేసుకున్న జగిత్యాల టౌన్ పోలీసులు శేఖర్ కోసం గాలింపు చేపట్టారు. బుధవారం పట్టణంలోని చిన్నకెనాల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, సంచితో వెళ్తున్న శేఖర్‌ను ఆపగా, పారిపోయేందుకు ప్రయత్నించగా, పోలీసులు పట్టుకుని విచారించారు. పట్టణంలోని ఆలయాల్లో దొంగతనం చేసినట్లు అంగీకరించాడని, చోరీ చేసిన రూ. 63వేల విలువైన వెండి, రాగి పాత్రలతో పాటు రూ. 3,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.

ఏడేళ్లు.. 27 చోరీలు....

శేఖర్ ఏడేళ్లలో 27 దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగతనం చేసిన తర్వాత పోలీసులకు దొరకడం, జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తర్వాత తిరిగి దొంగతనాలు చేయడం శేఖర్‌కు రివాజుగా మారింది. ఇలా ఏడేళ్లలో 27 చోరీలకు పాల్పడగా, జగిత్యాల పట్టణంలోనే శేఖర్ మీద 17 కేసులు నమోదయ్యాయి. ఒంటరిగానే దొంగతనాలకు పాల్పడే శేఖర్ జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి మండలాల్లో చోరీలను లక్ష్మి అనే మహిళతో కలిసి చేశాడు. శేఖర్ పోలీసులకు చిక్కగా, అతడికి సహకరించిన లక్ష్మి పరారీలో ఉంది.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

జిల్లా కేంద్రంలోని ఓ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల/జగిత్యాల టౌన్/ సారంగాపూర్ / కథలాపూర్/ ఇబ్రహీంపట్నం/ మారుతీనగర్/ కొడిమ్యాల, మార్చి 5: జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ తెలిపారు. జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 7522 మంది విద్యార్థులకు గానూ 7280 మంది హాజరుకాగా, 242 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఇందులో జనరల్‌కు సంబంధించి 6474 మంది విద్యార్థులకు గానూ 6322 మంది హాజరుకాగా, 152 మంది గైర్హాజర్యారు. వొకేషనల్‌కు సంబంధించి 1048 మంది విద్యార్థులకు గానూ 958 మంది హాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు అల్ఫోర్స్, శ్రీచైతన్య, ఎన్ఎస్‌వీ జూనియర్ కళాశాలల్లోని కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.

బాలిక మృతికి కారణమైన వ్యక్తికి జైలు

పెగడపల్లి, మార్చి 5: బాలికను వేధించి, మృతికి కారకుడైన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫోక్సో కోర్టు న్యాయమూర్తి నీలిమ బుధవారం తీర్పు ఇచ్చారు. పెగడపల్లి ఎస్ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజారాంపల్లికి చెందిన ఓ బాలికను ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం రవి ప్రేమ పేరుతో వేధించాడు. వేధింపులు తాళలేక ఆ బాలిక 2022లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. బాలిక తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. ఈ ఘటనపై సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ వాటిని ఫోక్సో కోర్టు న్యాయమూర్తి నీలిమ ముందు ప్రవేశ పెట్టారు. సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందుతుడు రవికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ సాగర్‌ను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, సీఐ రవి, ఎస్ఐ రవికిరణ్ అభినందించారు.

'ఆరోపణలు మానుకోవాలి'

మల్లాపూర్, మార్చి 5: చిట్టాపూర్ సహకార సంఘ పాలకవర్గంపై ఆరోపణలు మానుకోవాలని సంఘం చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్టాపూర్‌లోని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ పాలకవర్గం హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కొందరు కావాలని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గత పాలకవర్గం హయాంలో అవినీతి ఆరోపణలు వచ్చాయని, దీనికి సంబంధిత అధికారులు సుమారు రూ.1.11 కోట్లకు సర్ చార్జ్ ఆర్డర్ జారీ చేశారని తెలిపారు. తమ పాలకవర్గ సభ్యులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో సభ్యులు శంకర్, రాధ, రాజిరెడ్డి, నారాయణరెడ్డి, పెద్ద అంజన్న, మారుతి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సర్వీసు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు

జగిత్యాల టౌన్, మార్చి 5: ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో లాంగ్వేజ్ పండిత్ (హిందీ)గా పీవో 2018 ద్వారా నియమింపబడిన తహసీన్ సుల్తానాను సర్వీసు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈవో రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తహసీన్ సుల్తానా జనవరి 6, 2022 నుంచి అనధికారికంగా విధులకు గైర్హాజరవుతుండడంతో ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 260, తేదీ 4-9-2003ను అనుసరించి ఈనెల 3 నుంచి లాంగ్వేజ్ పండిత్‌గా ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

వృత్తి నైపుణ్యంతో ఉద్యోగావకాశాలు

- మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు
- శిక్షణ పొందిన యువతకు సర్టిఫికేట్ల ప్రదానం

మెట్‌పల్లి: యువకుడికి సర్టిఫికేట్ అందజేస్తున్న మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి, మార్చి 5: వృత్తి నైపుణ్యంతో అనేక రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మహారాష్ట్ర మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేట రెవెన్యూ శివారులో గల టాటా స్టైవ్ శిక్షణ (అమ్మక్కపేట) కేంద్రంలో శిక్షణ పొందిన యువతకు బుధవారం మాజీ గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధి కోసం యువతకు టాటా స్టైవ్ ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది యువతీయువకులు ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, మెట్‌పల్లి ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఈ శిక్షణ కేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు. టాటా స్టైవ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది వృత్తి నైపుణ్యంతో 4850 మంది యువతీయువకులు పలు కంపెనీల్లో ఉద్యోగం సాధించారని పేర్కొన్నారు. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా నిర్వహిస్తున్న టాటా స్టైవ్ శిక్షణ కేంద్రాన్ని మెట్‌పల్లి ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాటా స్టైవ్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ పట్టణంలో...

రాయికల్, మార్చి 5: వృత్తి విద్య కోర్సులతో మంచి భవిష్యత్ ఉంటుందని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్, ఎలక్ట్రీషియన్, నర్సింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు బుధవారం ఆయన సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, శిక్షణ పూర్తయిన అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేశ్, ప్రమోద్, సిబ్బంది, జీయర్ ట్రస్ట్ ప్రతినిధి ఎద్దండి ముత్యం రాజు రెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ సిబ్బంది గీత రెడ్డి, కౌశిక్, రఘు, మాజీ సర్పంచ్ తురగ రాజిరెడ్డి పాల్గొన్నారు.

పాల కేంద్రంలో తనిఖీలు

పచ్చళ్లను సీజ్ చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష

మెట్‌పల్లి, మార్చి 5: పట్టణంలోని పాత రాజకళామందిర్ థియేటర్ లేడీస్ గేట్ సమీపంలోని అమృత మిల్క్ సెంటర్‌లో ఆహార కల్తీ నిరోధక శాఖ జిల్లా అధికారి అనూష బుధవారం తనిఖీలు చేపట్టారు. కల్తీ, కాలం చెల్లిన ఆహార పదార్థాలు పెద్ద ఎత్తున బయటపడ్డాయి. మిల్క్ సెంటర్ పేరిట మరో వైపు పచ్చళ్ల వ్యాపారం కొనసాగిస్తున్న విషయం వెలుగు చూసింది. నాసిరకం పదార్థాలతో పచ్చళ్లు, వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. కల్తీ నెయ్యి, వివిధ రకాల పచ్చళ్లు, కాలం చెల్లిన ఆహార పదార్థాలను సీజ్ చేశారు. అలాగే, కుళ్లిపోయిన పలు రకాల పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించారు. మిల్క్‌సెంటర్ నిర్వాహకులపై కేసు నమోదు చేశామని, ప్రజారోగ్యానికి హాని కలిగించే ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆహార కల్తీ నిరోధక శాఖ జిల్లా అధికారి స్పష్టం చేశారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

జగిత్యాల అర్బన్, మార్చి 5: పట్టణంలోని పలు స్కానింగ్, ఇన్‌ఫెర్టిలిటీ సెంటర్లలో రాష్ట్ర పీసీపీఎన్‌డీటీ నోడల్ ఆఫీసర్ డా. సూర్యశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం దవాఖానలను నిర్వహించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్‌నో నమోదు చేయించుకున్న డాక్టర్లు మాత్రమే వైద్యసేవలందించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో రికార్డులు, స్కానింగ్ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి, ఆపరేషన్ కమిటీ సభ్యురాలు డా. సాయి సుధ, సఖీ కో-ఆర్డినేటర్ లావణ్య, అశ్విని, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణాధికారి రాజేశం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ధర్మపురి రూరల్, మార్చి 5: ధర్మపురి మండలం గాదెపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదెపల్లిలో మంగళవారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ఘటనలో తుమ్మెనాల గ్రామానికి చెందిన అప్పాల మల్లయ్య (55) అక్కడికక్కడే మృతి చెందాడు. దోనూర్‌కు చెందిన కస్తూరి లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు కాగా, దవాఖానకు తరలించారు.

గడువులోగా సీఎమ్మార్ అప్పగించాలి

జగిత్యాల, మార్చి 5: జిల్లాలోని రైస్ మిల్లర్లు గడువులోగా సీఎమ్మార్ బకాయిలు అప్పగించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం జిల్లాలోని రైస్‌మిల్లుల యజమానులతో సీఎమ్మార్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, ఈనెల 17వ తేదీలోగా సీఎంఆర్ బకాయిలు అప్పగించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పౌర సరఫరాల క్షేత్ర స్థాయి సిబ్బంది రోజు వారీ లక్ష్యం మేరకు వారి పరిధిలోని మిల్లుల నుంచి సీఎమ్మార్ అప్పగించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, ఎఫ్‌సీఐ అధికారులు సీఎమ్మార్ గోదాముల్లో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎమ్మార్ దిగుమతి చేయడానికి హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన

రాయికల్, మార్చి 5: మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారులో గల నివేదిత కృష్ణారావు వృద్ధాశ్రమాన్ని బుధవారం సాయంత్రం మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కాసేపు ముచ్చటించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల టౌన్, మార్చి 5: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ వార్షికోత్సవం బుధవారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడ ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని, క్రమశిక్షణాయుత బోధనతో చక్కని ఫలితాలు వస్తాయని, ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో వాసం భీమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామానుజం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ లలిత, మాజీ చైర్మన్ గట్ల ప్రతాప్, ఉపాధ్యాయ సంఘం నాయకులు బోనగిరి దేవయ్య, ఆనందరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పద్మాకర్, ఉపాధ్యాయులు జయశ్రీ, సారాబేగం, రజాక్, శ్రీనివాస్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, కుమార్ రాజేందర్, కరుణాకర్, సత్యనారాయణ, ఉమేరా, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలన

సారంగాపూర్, మార్చి 5: బీర్‌పూర్ మండలం చిత్రవేణి గూడెంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, నిర్మాణ పనులను బుధవారం జడ్పీ సీఈవో గౌతం రెడ్డి పరిశీలించారు. గ్రామంలో 74 ఇండ్లు మంజూరు కాగా, 18 ఇండ్ల నిర్మాణ పనులు చేపడుతుండడంతో వాటిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, కార్యదర్శులు లివిన్, ఆదిత్య, మాజీ సర్పంచ్ చిక్రం సుగుణ-మారుతి పాల్గొన్నారు.

పసుపు క్వింటాల్ @ రూ.11,011

మెట్‌పల్లి, మార్చి 5: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో పసుపు క్రయ విక్రయాలు జోరందుకున్నాయి. బుధవారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.11,011 కనిష్ఠంగా రూ.5,656, పసుపు మండ (గోళ)కు గరిష్ఠంగా రూ.10,001, కనిష్ఠంగా రూ.5,228, చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.9,466, కనిష్ఠంగా రూ.5 వేలు పలికింది. మార్కెట్‌లో 1837 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 13037 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

మల్లాపూర్ పీహెచ్‌సీ తనిఖీ

మల్లాపూర్, మార్చి 5: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. దవాఖానలో రికార్డులు, మందులు, ల్యాబ్‌లో రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడంతో పాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాహిని, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ధర్మపురి, మార్చి 5: ధర్మపురిలో ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహించే లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి నది తీరాన భక్తులకు ఇబ్బందులు కలగకుండా లైట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, తాగునీరు, మొబైల్ టాయ్‌లెట్స్, ఇతర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ధర్మపురి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టెంపుల్ ఈవో శ్రీనివాస్, మున్సిపల్ ఇరిగేషన్ అధికారి నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, నాయబ్ తహసీల్దార్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రిటైర్డ్ ఉద్యోగి విరాళం

ఇబ్రహీంపట్నం, మార్చి 5: ఇబ్రహీంపట్నం రిటైర్డ్ లైన్‌ఇన్‌స్పెక్టర్ చింతకింది హనుమంతు ప్రసాద్ తన పెన్షన్ నుంచి రూ.లక్ష ఇటిక్యాలలోని వృద్ధాశ్రమానికి బుధవారం అందజేశారు. మండలంలోని అమ్మక్కపేటలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా వృద్ధాశ్రమం నిర్వాహకులకు చెక్కు అందజేశారు. ప్రసాద్-జమున దంపతులను మాజీ గవర్నర్ అభినందించారు. ట్రాన్స్‌కో ఏడీఏ మనోహర్, మెట్‌పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, భూంరావు, సుఖేందర్‌గౌడ్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

కథలాపూర్, మార్చి 5: భూషణరావుపేటలోని జడ్పీ హైస్కూల్‌తో పాటు కథలాపూర్‌లోని మాస్ట్రో హైస్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్ఎంలు నల్ల రాజయ్య, ఆకుల రంజిత్, కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థి ప్రతిభ

జగిత్యాల, మార్చి 5: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ విద్యార్థి గోనెల అక్షయ ఇటీవల కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2025 పోటీల్లో ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించింది. అక్షయను ప్రిన్సిపాల్ రజితరావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు అభినందించారు.

చిత్ర షూటింగ్‌లకు జగిత్యాల కేంద్రం కావడం శుభపరిణామం

జగిత్యాల, మార్చి 5: జగిత్యాల సినిమా షూటింగులకు కేంద్రం కావడం శుభపరిణామమని డీఎస్పీ రఘుచందర్ అన్నారు. సారంగాపూర్ మండలం నగునూర్ లచ్చక్కపేటకు చెందిన దన్‌రాజ్ లెక్కల దరకత్వంలో గరుడవేగ అంజి ఫొటోగ్రఫీలో అమరావతి మూవీ మేకర్స్ అధినేత అశోక్ నిర్మాణ సారథ్యంలో నిర్మిస్తున్న 'హే చికితా' సినిమా సన్నివేశాలను బుధవారం డీఎస్పీ రఘుచందర్, టౌన్ సీఐ వేణుగోపాల్ తిలకించారు. జగిత్యాలలోని విరుపాక్షి గార్డెన్‌లో పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సన్నివేశాలను తెరకెక్కించారు. ఈ కార్యక్రమంలో ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత రాజు, ఆయన్స్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉద్యాన వన శాఖ అధికారిగా శ్యామ్‌ప్రసాద్

జగిత్యాల టౌన్, మార్చి 5: జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారిగా శ్యామ్‌ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ సస్పెండ్ కాగా, ఆయన స్థానంలో జగిత్యాల ఉద్యానశాఖ కార్యాలయంలో హెచ్‌వో టెక్నికల్‌గా పనిచేస్తున్న శ్యామ్‌ప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టాలని రాష్ట్ర ఉద్యాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

మల్లికార్జున స్వామి జాతర

సారంగాపూర్, మార్చి 5: అర్పల్లి గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి పట్నాలు, జాతర వేడుకలు వైభవంగా నిర్వహించారు. అటవీ ప్రాంతంలోని రాజరాజేశ్వర స్వామి, మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ, ఆంజనేయ స్వామి దేవతా మూర్తులను ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి, మాజీ సర్పంచ్ శ్రీలత-ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

జగిత్యాల రూరల్, మార్చి 5: జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ బస్టాప్